01.11.2004

ఆర్‌బిఐ/2004-05/268

ఆర్‌పిసిడి. సిఓ ఆర్‌ఎఫ్‌బిసి 55/07.38.01/2004-05

అన్ని రాష్ట్ర మరియు జిల్లా సహకార బ్యాంకులకు

ఆర్యా

**2004-05 సంవత్సర ఏడాది విధాన ప్రకటన మధ్యాంతర సమీక్ష-**

**సాధారణ నివాసేతరుల (సానిఇ-ఎన్‌ఆర్‌ఓ)**

**టర్మ్ డిపాజిట్ల కాల పరిమితి తగ్గింపు**

19-4-2001 నాటి మాస్టర్ సర్క్యులర్‌లోని (ఆర్‌పిసిడి నెం. ఆర్‌ఎఫ్ డిఅయిఆర్. బిసి 77/07.38.01/2000-01) పేరా 1 (i) గమనించండి. ప్రస్తుతం బ్యాంకులు 15 లక్షల రూ. అంతకు మించిన మొత్తాలకు బ్యాంకులు కనీస కాల పరిపక్వ పరిమితి 7 రోజులకు తగ్గకుండా 15 లక్షల రూ. దిగువన మొత్తానికి 15 రోజుల కనీస కాల పరిపక్వ పరిమితి ఉంది.

2. 2004-05 సంవత్సరపు ఏడాది విధాన ప్రకటన మధ్యాంతర సమీక్షలోని పేరా 73, 74ల ప్రకారం (ప్రతి జతపరిచాం) మార్గదర్శకాలను సమీక్షించి టర్మ్ డిపాజిట్ల కాల పరిమితిలో ఏకరూపత కల్పించారు. బ్యాంకులు వాటి నిర్ణయానుసారం దేశీయ / సానిఇ/ ఎన్‌ఆర్‌ఓ టర్మ్ డిపాజిట్ల కనీస కాలపరిమితిని రూ. 15 లక్షల దిగువ మొత్తాలకు 15 రోజుల నుంచి 7 రోజులకు తగ్గించవచ్చు. ఏమయినా బ్యాంకులు 15 లక్షల రూ. ఎగువ మొత్తాలకు వడ్డీరేటు వైవిధ్యాన్ని కొనసాగించే స్వేచ్ఛ ఉంటుంది. సవరించిన సూచనలు 1.11.2004 నుంచి అమలులోకి వస్తాయి.

3. దయచేసి అందినట్లు సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి తెలియజేయండి.

మీ విధేయుడు

(జి. శ్రీనివాసన్)

చీఫ్ జనరల్ మేనేజర్

జతపరిచింది: పైన సూచించింది.

---

**వడ్డీ రేటు విధానం**

*(సి)దేశీయ టర్మ్ డిపాజిట్ల కాలపరిమితి తగ్గింపు*

73. మొత్తం దేశీయ టర్మ్ డిపాజిట్ల కనీస పరిపక్వత ప్రస్తుతం (రూ. 15 లక్షలు అంతకు మించిన మొత్తాలకు) ఏడు రోజులుగా ఉంది. (15 లక్షలు అంతకు లోబడిన మొత్తాలకు)

చిల్లర దేశీయ టర్మ్ డిపాజిట్లకు 15 రోజులుగా ఉంది. టర్మ్ డిపాజిట్ల కాలపరిమితిలో ఏకరూపత కల్పించడానికి ఈ విధంగా ప్రతిపాదించారు.

- చిల్లర దేశీయ టర్మ్ డిపాజిట్ల కనీస కాలపరిమితిని (15 లక్షల రూపాయల పరిమితికి లోబడిన మొత్తాలకు) 15 రోజుల నుంచి 7 రోజులకు బ్యాంకులు వాటి నిర్ణయానుసారం తగ్గించుకోవచ్చు.

74. మొత్తం దేశీయ టర్మ్ డిపాజిట్లకు రూ. 15 లక్షలు అంతకు పైబడిన మొత్తాలకు ప్రస్తుతం ఉన్న విధానం అంటే వడ్డీరేట్ల వైవిధ్యాన్ని కొనసాగించే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంది.